# పసివాడి ప్రాణం నిలబెట్టిన

# డా.ప్రవీణ్




- ◆ఖమ్మంలోని డా.ప్రవీణ్ ఈఎన్‌టీ హాస్పిటల్‌లో అరుదైన వైద్యం..
- ◆మూడేండ్ల చిన్నారికి తప్పిన ప్రాణ గండం
- ◆రబ్బర్ బుల్లెట్ గొంతులో ఇరుక్కుని రెండేండ్లుగా నరకం చూసిన బాలుడు
- ◆పలు హాస్పిటల్స్‌కు తిరిగినా ఫలితం శూన్యం
- ◆ఎట్టకేలకు డా.ఎంజీవీ ప్రవీణ్ ఈఎన్‌టీ హాస్పిటల్‌లో రబ్బర్ బుల్లెట్ గుర్తింపు
- ◆హై అడ్వాన్ ఎండో స్కోపీ ద్వారా చాకచక్యంగా బయటకు తీసిన డా.ఎంజీవీ ప్రవీణ్
- ◆క్షేమంగా ఇంటికి చేరిన బాలుడు
- ◆డా.ప్రవీణ్‌కు కృతజ్ఞతలు తెలిపిన పేరెంట్స్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



సరిగ్గా రెండేండ్ల కిందట బొమ్మ తుపాకీతో ఆడుకుంటున్న ఏడాది వయసున్న ఓ చిన్నారి గొంతులోకి వేగంగా దూసుకెళ్లిన రబ్బర్ బుల్లెట్ లాంటి వస్తువు..గొంతులోపలికి వేగంగా వెళ్లి అంగిలి పై భాగాన, మెదడుకు రక్త ప్రసరణ జరిగే ప్రాంతానికి ఇబ్బందిగా మారింది. అది గొంతులో ఇరుక్కున్న విషయం తల్లిదండ్రులు గుర్తించక పోవడంతో రెండేండ్లుగా ఆ బాలుడు నరకం అనుభవించారు. నిత్యం గొంతు నొప్పితో విపరీతంగా ఏడుస్తూ ఉండటంతో వివిధ హాస్పిటల్లలో ఆ బాలుడికి వైద్యం అందించినా పలువురు వైద్యులు ఎండోస్కోపీ చేసినా అది రబ్బర్ వస్తువు కావడంతో పాటు అంగిలి పై భాగాన ఇరుక్కుని పోవడంతో వైద్యులు గుర్తించలేకపోయారు. ఈ పరిస్థితుల్లో ఎంతకూ బాలునికి గొంతు నొప్పి తగ్గక పోవడంతో ఖమ్మంలోని డా.ఎంజీవీ ప్రవీణ్ ఈఎన్‌టీ హాస్పిటల్‌కు తీసుకురావడంతో అక్కడ డా.ప్రవీణ్ బాలుడిని నిశితంగా పరిక్షలు నిర్వహించి సీటీ స్కాన్ ద్వారా తలమొత్తం పరిక్షించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సాదారణంగా హై అడ్వాన్స్ ఎక్విప్ మెంట్ కలిగి ఉండటంతో పాటు ఈఎన్‌టీ వైద్యుడు కావడంతో డా.ప్రవీణ్ బాలుడికి ప్రాణదానం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...





**అరుదైన వైద్యంతో బాలుడికి ప్రాణదానం..**

మహబూబాబాద్ జిల్లా పాతపోచారం గ్రామానికి చెందిన పి.షన్ముఖ్ అనే మూడు సంవత్సరాల వయసు గల బాలుడు గత ఏడాదిగా గొంతు నొప్పి, మింగలేకో పోవడం, సరిగా తినలేకపోవడం అనే ఇబ్బందులతో చాలా హాస్పిటల్స్ లో చూపించినా ప్రయోజనం లేకపోవడంతో పాటు బాలుడికి గొంతు నొప్పి తగ్గకపోవడం తో డా.ఎంజీవీ ప్రవీణ్ ను జూన్ 18 న సంప్రదించారు. ప్రవీణ్ ఈ ఎన్ టీ హాస్పిటల్‌లో ఎండోస్కోపీ చేసి చూస్తే బాలుడు ఏదో మింగి ఉంటాడు అని అనుమానం వచ్చి ఎండోస్కోపీ లో అంగిలి భాగంలో అనుమానాస్పదంగా కనిపిస్తే దానికి సీటీ స్కాన్ తీపించి ఏదో ఆకారం ఉంది అని గమనించి ఫారిన్ బాడీ ఉంది అని నిర్ధారణ చేసి వెంటనే ప్రవీణ్ ఈ ఎన్ టీ లో అడ్మిట్ చేసి ఎండోస్కోపీ విధానంతో ఆ ఫారిన్ బాడీ కపాలం మెదడు అడుగు అత్యంత సున్నితమైన భాగాన ఇరుక్కుని ఉన్న బుల్లెట్ ఆకారం లో పదునైన ఆట వస్తువుని అతి క్లిష్టమైన సర్జరీని 2 గంటల పాటు శ్రమించి చేసి ఎండోస్కోపీ విధానం తో బయటకు తీయడం జరిగింది. తీసిన తరువాత ఆ వస్తువు బాలుడు ఆడుకునే గన్ లో బుల్లెట్ గా గుర్తించారు. అది చాలా అతి సున్నితమైన బాగం లో సంవత్సరం పాటు ఇరుక్కుపోవడం తో బాలుడికి గొంతు నొప్పి విపరీతంగా రాగా మరియు అలానే వదిలేసి సకాలంలో ఇప్పటికీ గుర్తించలేకపోతే కపాలం లో నుండి మెదడు వరకు చోచ్చుకునిపోయే అవకాశం ఉండేది అని, పక్కన అతి సున్నితమైన మెదడు కి రక్తం సరఫరా చేసే రక్త నాళాలను డామేజ్ చేసే అవకాశం ఉండేది అని, ఆ ప్రమాదం నుంచి సేఫ్ గా బాలుడిని రక్షించగలిగాం అని ప్రవీణ్ ఈ ఎన్ టీ హాస్పిటల్ అధినేత డా.ఎంజీవీ ప్రవీణ్ తెలిపారు. బాలుడు జూన్ 19 న క్షేమంగా డిశ్చార్జ్ అయ్యారు . ఇలాంటి పదునైన వస్తువులతో ఆడేటప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి అని డా.ప్రవీణ్ సూచించారు. ఈ ఎన్ టీ సర్జన్ డా.ఎంజీవీ ప్రవీణ్ సర్జన్ తో పాటు డా.సురేష్ (అనేస్థిషియా) డా.ప్రవీణ్‌కు సహకరించారు. ఈ సందర్భంగా పేషెంట్ పి.షన్ముఖ్, తండ్రి శ్రవణ్ కుమార్, తల్లి, సౌజన్య డా.ఎంజీవీ ప్రవీణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

